

కుభీర్: ప్రచార రథంపై నుంచి ప్రసంగిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి



ఉట్నూర్: కూరగాయల వ్యాపారికి మ్యానిఫెస్టోపత్రం ఇస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్, జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్

# గులాబీ జోష్

ఆదిలాబాద్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం విస్తృతంగా సాగుతోంది. మంగళవారం ప్రచార హోరు కొనసాగించారు. నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఇంద్రకర ణ్ రెడ్డి గుండంపల్లి, సముందర్‌పల్లి, కాండ్లీ, మాడెగాం, కదిలి, న్యూలోలం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.కుభీర్ మండలంలో పల్సి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 50 మంది యువకులు ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఉట్నూర్ మండలం కుమ్మరితండా, వడ్‌గల్‌పూర్, జైత్రంతండా, శ్యాంపూర్, హస్నాపూర్ గ్రామాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్, జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్ ప్రచారానికి వెళ్లగా ప్రజలు ఘనంగా ఆహ్వానించారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలో చాంద(టీ), భీంసరి, అర్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న ప్రచారం నిర్వహించారు. తలమడుగు మండలంలోని చర్లపల్లిలో ఆదివాసీ మహిళలకు ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ ఓటు అభ్యర్థించారు.



దిలావర్‌పూర్: సముందర్‌పల్లీ మంత్రికి ఆశీర్వాదం ఇస్తున్న వృద్ధురాలు వడ్ల గంగవ్వ



ఎదులాపురం: రాంనగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్



ఎదులాపురం: ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు గజమాల వేస్తున్న నాయకులు



ఖానాపూర్ రూరల్: గోసంపల్లెలో జాన్సన్‌నాయక్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆదిలాబాద్ రూరల్ : ప్రజలకు అభివాదం చేస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



బైంసాటౌన్ :మహాగాంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి



ఎదులాపురం: రణదీవేనగర్‌లో ప్రచారం చేస్తున్న జోగు రామన్న సతీమణి జోగు రామ



భీంపూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సోన్: జాఫ్రాపూర్‌లో ఓటర్లకు పథకాలను గురించి వివరిస్తున్న అల్లోల దివ్యారెడ్డి



బోథ్ : సాయినగర్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి



తాంసి: చర్లపల్లిలో ఆదివాసీ మహిళలకు ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్



నార్నూర్: మరపగూడలో ఎడ్లబండిపై ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు